RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 315 పేజీలు - 08 మంగళవారం 07 అక్టోబర్ 2025

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు

**- ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి: సుప్రీం కోర్ట్**

**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 06:** ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీం వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయ స్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రా యాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.



# హైకోర్టులో తేల్చుకోండి



## బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట**

**హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం**

**సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్6 :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు.

మిగతాది 2లో...

## తీర్పు శుభ పరిణామం

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**

**ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం**



# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

**న్యాయవాది వేషంలో వచ్చి వస్తువు విసిరేందుకు ప్రయత్నించిన వ్యక్తి**




సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై దాడికి విఫలయత్నం

వెంటనే అడ్డుకుని బయటకు తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది

ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ

సంయమనం పాటించిన సీజేఐని ప్రశంసించిన ప్రధాని

దుశ్చర్యపై సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం తీవ్ర ఆగ్రహం

# మావోయిస్టు పార్టీలో కలకలం

**: పొలిట్ బ్యూరోకు అగ్రనేత మల్లోజుల రాజీనామా**



**ఉద్యమాన్ని కాపాడలేకపోయినందుకు క్షమాపణలు**

**అనవసర త్యాగాలకు ముగింపు పలకాలని సూచన**

**పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై విమర్శలు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్6 :** మావోయిస్టు పార్టీలో పెను ప్రకంపనలు రేగాయి. ఆ పార్టీ అగ్రనేత, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. సాయుధ పోరాటాన్ని విరమించాలని క్యాడర్‌కు పిలుపునిస్తూ ఆయన రాసిన లేఖ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొన్ని అనివార్య కారణాల వల్ల, ఈ పదవిలో కొనసాగే అర్హత తనకు లేదని భావించి పార్టీని వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

మిగతా2లో...


# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

**హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం**

**రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం**

**సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 6:** తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. మిగతాది 2లో...



# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

**వైద్య శాస్త్రంలో ముగ్గురిని వరించిన నోబెల్ బహుమతి**

**మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రతిష్ఠాత్మక పురస్కారం**

**ఈ నెల 13 వరకు కొనసాగనున్న నోబెల్ బహుమతులు**




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్6 :** వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు గాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. మిగతా2లో...

# మీ బకాయిలు మేం చెల్లిస్తున్నాం

**మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం -శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం**

**హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 6:** మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని

మిగతాది 2లో...



# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...

**జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

**13న ఉపఎన్నిక నోటిఫికేషన్, 21 వరకు నామినేషన్**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,92,669 ఓటర్లు**




## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...

# కటింగ్ మాస్టర్

**: రేవంత్‌పై హరీశ్ రావు సెటైర్లు**

**కేసీఆర్ పనులకు రిబ్బన్లు కట్ చేయడమే రేవంత్ పని అని ఎద్దేవా**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 6:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాదని, ఆయనో 'కటింగ్ మాస్టర్' అని ఘాటుగా మిగతా 2లో...



## రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన

# జస్టిస్ వి.గోపాల గౌడ

**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**

**గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**


**తొలి అక్షరం/బెంగళూరు,అక్టోబర్ 6:** సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని మిగతాది 2లో...



# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్6 : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.

వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి




నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన సంయమనాన్ని ప్రశంసించారు. ఇది న్యాయ విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని అభినందించారు. మరోవైపు, ఈ దుశ్చర్యను సుప్రీంకోర్టు అడ్వొకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (స్కోరా) ఏకగ్రీవ తీర్మానంతో ఖండించింది. న్యాయవాద వృత్తికే అవమానకరమైన ఈ చర్య, న్యాయస్థానం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

(మొదటి పేజి తరువాయి)

రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ



పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, అల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.

ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# హైకోర్టులో తేల్చుకోండి

(మొదటి పేజి తరువాయి)

హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.


## తీర్పు శుభ పరిణామం

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన జస్టిస్ వి.గోపాల గౌడ

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. పవన్ మాట్లాడుతూ...పదవిలో



ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు.

# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

(మొదటి పేజి తరువాయి)

వైద్య విభాగంతో ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి. మానవ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ తన సొంత అవయవాలపై దాడి చేయకుండా ఎలా నిరోధించబడుతుందనే రహస్యాన్ని ఛేదించినందుకు గాను వీరికి ఈ పురస్కారం లభించింది. వీరి పరిశోధనలు పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్ అనే విధానంపై దృష్టి సారించాయి. దీని ద్వారా నియంత్రిత టీ కణాలుగా పేర్కొనబడే ప్రత్యేక రోగనిరోధక కణాలు ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించే సంరక్షకులుగా ఎలా పనిచేస్తాయో వారు తమ పరిశోధనలు గుర్తించారు.

# మావోయిస్టు పార్టీలోకలకలం

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఆయన ఓ లేఖ విడుదల చేశారు. పార్టీ ఇప్పటివరకు అనుసరించిన పంథా పూర్తిగా తప్పని, దీనివల్ల ఉద్యమం తీవ్రంగా నష్టపోయిందని అంగీకరించారు. ఉద్యమాన్ని ఓటమి పాలుకాకుండా కాపాడలేకపోయినందుకు తాను క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జరిగిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం ఒక టీకా లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయుధాలు వీడాలనే నిర్ణయంపై పార్టీలో అంతర్గతంగా చర్చ జరిగిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి జీవించి ఉన్నప్పుడే ఈ అంశంపై చర్చ జరిగిందని గుర్తుచేశారు. ఈ విషయంలో పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ఫాసిస్టు పరిస్థితుల్లో సాయుధ పోరాటం ద్వారా లక్ష్యాన్ని చేరుకోలేమని స్పష్టం చేశారు. అనవసర త్యాగాలకు ఇకనైనా ముగింపు పలికి, పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని క్యాడర్‌కు ఆయన సూచించారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...

తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్6 :తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝార?ండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

## రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...

# కటింగ్ మాస్టర్

(మొదటి పేజి తరువాయి)

విమర్శించారు. జేబులో ఎప్పుడూ కత్తెర పెట్టుకుని తిరుగుతూ, కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్లు కత్తిరించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఒకవేళ రిబ్బన్లు కత్తిరించకపోతే, కేసీఆర్ అమలు చేసిన పథకాలను కత్తిరించడమే రేవంత్ పని అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని పదేపదే చెబుతున్న సీఎం రేవంత్, అదే ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని ఎలా తరలిస్తున్నారని హరీశ్ సూటిగా ప్రశ్నించారు. "కేసీఆర్ చెమటోడ్చి నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరం. మరి మల్లన్నసాగర్‌ను మీ నాన్న కట్టారని నీళ్లు తీసుకెళుతున్నారా?" అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని చెప్పినా ప్రజలు ఇక నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. కొత్తగా పింఛన్లు ఇవ్వకపోగా, ఉన్న రెండు లక్షల పింఛన్లను తొలగించారని ఆరోపించారు. కల్యాణలక్ష్మి పథకం కింద 8 లక్షల తులాల బంగారం లబ్ధిదారులకు బాకీ పడ్డారని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని, ఎన్నికల ముందు రజినీకాంత్‌లా కనిపించిన రేవంత్, అధికారంలోకి వచ్చాక 'గజినీకాంత్'లా హామీలను మర్చిపోయారని సెటైర్లు వేశారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వమని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీలపైనా హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. "వడ్లకు ఒక నీతి, గోధుమలకు మరో నీతా?" అని కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఉందా? అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తే, వాటన్నింటినీ పింక్ బుక్కులో రాసిపెట్టుకుంటున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని జిల్లాల్లోనూ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మీ బకాయిలు మేం చెల్లిస్తున్నాం



(మొదటి పేజి తరువాయి)

రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పొరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్టాల్లో్ర కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

## పౌష్టిక ఆహారాన్ని, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం విద్యను అందించాలి

**పరిసరాలను, వంటగదిలను శుభ్రంగా ఉంచాలి: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 6:** విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం విద్య బోధన చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లును,ముత్యాలమ్మ గూడెం బాలికల ఆశ్రమ పాటశాలను, అంగన్వాడీ కేంద్రం , మండల ప్రాథమిక పాటశాలను,ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లోని కిచెన్ షెడ్ ,డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, లైబ్రరీ తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు,విద్యార్థుల యొక్కవివరాలను, వారి యొక్క అభ్యసన సామర్థ్యాలను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, విద్యార్థులతో ముచ్చటించి వారి విషయావగహన పరీక్షించారు. విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం, డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాఠ్యాంశాలను పూర్తిచేయాలని ఆదేశించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనంతో పాటు, మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు,విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీసేలా పాట్యాంశాలను భోదించాలని అన్నారు.క్రమం తప్పకుండా పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, వారి యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్య సానిటేషన్ చేయాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మా ఓటు అప్పట్లో విలువైంది... కానీ మా జీవితం ఇప్పుడు విలువలేదా?"

**"ప్రతిజ్ఞలు పేపర్లకే పరిమితమా? పేదల గోడలకే భూమ్మీద భారమా?"**

**"మా ఓటు మీ బల్లెంతో కొట్టే నంబరేనా? మా బాధల సంఖ్య కనిపించదా?"**

**బాధితులు బుర్ర ఐలమ్మ యాకయ్య**





**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 6:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ మాదిగ కాలనీలో నివసించే బూర ఐలయ్య–యాకమ్మ దంపతులు అవసరానికి ఇల్లు లేక మట్టి గోడల కట్టెల మధ్య ప్రాణాలు పెట్టుకుని బతుకుతున్నారు. ఇటీవలి వర్షాలతో గోడలు కూలిపోవడానికి దగ్గరయ్యాయి.. రాత్రిళ్లు నిద్రపోయే ధైర్యం కూడా లేదు."వచ్చి ఓటు అడిగినప్పుడు 'ఇల్లు ఇస్తాం' అన్నారు.. మేము నమ్మి ఓటేశాం. ఇప్పుడు మేము కనబడటం లేదు. మేము పేదలమే గానీ మనుషులమే కదా! మా ప్రాణాలు కంటే ఓటులే ముఖ్యమా?" అని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు."ప్రభుత్వ పథకాలు ఎవరికి? మా లాంటి బడిబడివాళ్లకా? లేక పార్టీలో తిరిగేవాళ్లకేనా?" అంటూ ప్రశ్నించారు."మట్టిగోడ కూలి మా ప్రాణాలు పోయేలోపు స్పందించండి. మాకు ఇల్లు ఇవ్వండి. మా పిల్లల ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయి" అని బాధితులు వేడుకుంటున్నారు. స్థానికులు కూడా ఈ కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**● మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కాళీ**



**తొలి అక్షరం/పెద్దవంగర అక్టోబర్ 6:** మండలానికి చెందిన కాన్వాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మరబోయిన ప్రదీప్, మాజీ వార్డు సభ్యుడు భూక్య కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఠాగూర్ ముత్యం, రవి తదితరులు ఈరోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజలతో కలసి పని చేసే పార్టీ కాంగ్రెస్. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల హక్కుల కోసం పోరాడే పార్టీగా కాంగ్రెస్ నిలుస్తుంది. ఈరోజు కాంగ్రెస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నాను అని తెలిపారు. అలాగే ఆమె, నియోజకవర్గ అభివృద్ధి కోసం అందరూ ఏకతాటిపై పనిచేయాలని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్.కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కేశవపురం గ్రామానికి చెందిన ఆరాల భరత్ తండ్రి బిక్షమయ్య గత వారం రోజులుగా కనబడట్లేదు



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 6:** మాడుగులపల్లి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన ఆరాల భరత్ అనే యువకుడు గత వారం రోజుల నుండి కనబడుట లేదని, తండ్రి బిక్షమయ్య మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం గత నెల 29వ తారీఖున యాదగిరిగుట్ట కు పోయి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయాడని, ఇప్పటివరకు తిరిగి రాలేదని భరత్ తండ్రి బిక్షమయ్య ఫిర్యాదు మేరకు భరత్ అదృశ్యమైన కేసును నమోదు చేశామని తెలియజేశారు. అట్టి వ్యక్తి ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెంబర్లకు. 8712670192, 9963742218 సమాచారం ఇవ్వగలరని కోరారు.

## జన్మదినం అంటే వేడుక కాదు.. సామాజీక బాధ్యత..

**ఘనంగా శాసనసభ్యుని జన్మదిన వేడుకలు**






**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 6:** జన్మదిన అంటే వేడుక కాదని, సామాజిక బాధ్యతగా స్వీకరించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ అధ్యక్షులు గడిపెల్లి చరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ నేతృత్వంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు కలిసి మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. జన్మదినం అంటే కేవలం వేడుక కాదు, సమాజానికి ఉపయోగపడే రోజుగా మార్చుకోవాలి అనే శాసనసభ్యులు మురళీ నాయక్ సిద్ధాంతం మేరకు పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రక్తదానానికి ముందుకు వచ్చిన యువతకు ఫోన్ లో ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు దేవారం ప్రకాష్ రెడ్డి,రమేష్ చందర్ రెడ్డి,అంబటి మహేందర్ రెడ్డి, మిట్ట కంటి రాంరెడ్డి, చిట్టే వెంకన్న,ఖలీల్ పాషా, రమేష్, బోడ రవి,బెల్లంకొండ శ్రీనివాస్, నర్సింగ శ్రీనివాస్, గునిగంటి కమలాకర్, గార్లపాటి సాయి తేజ, రాంపల్లి నవీన్,గొల్లపల్లి మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ,మేరమ యాడి గుడికి విద్యుత్ కాంతులు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సేవాలాల్ గుడి వద్ద విద్యుత్ ఏర్పాట్లు**

**మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్ ఆధ్వర్యంలో పనులు పూర్తి**

**హర్షం వ్యక్తం చేస్తున్న తండా ప్రజలు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 06:** షాద్ నగర్ నియోజకవర్గం లోని ఫరూక్ నగర్ మండల పరిధిలోని కడియాల కుంట తండాలో ఇటీవలే నూతనంగా నిర్మించిన సేవాలాల్ మరియు మేరమ యాడి గుడి వద్ద కరెంటు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు తోపాటు బోరు మోటర్ నీళు నిత్యం అందు బాటులో ఉండే విధంగా కరెంటు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు మరియు తాండ మాజీ సర్పంచ్ బుచ్చి రాజు నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పందించిన ఎమ్మెల్యే తన తన సహాయ సహకారాలు పండగ ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని భరోసా ఇస్తూ, తన సహకారంతో గుడి వద్ద కరెంటు బుడ్డిని ఏర్పాటు చేయించడం జరిగింది. గుడి నిర్మించిన సరిగ్గా కరెంటు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న తండా ప్రజలు ఈరోజు కరెంటు ఏర్పాటు చేయడంతో తండా ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తావ్ సింగ్ , సేవ్య , శంకర్ , రెడ్యా, మోహన్ ,రాజు ,రవి నాయక్, తావ్ సింగ్, గోపి, రమేష్ రాథోడ్,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి

**ప్రజా పాలనలో ప్రజల పక్షాన ప్రశ్నించే హక్కు లేదా..?**

**త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి**



**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 06:** పెద్దల భూములను కాపాడి పేద రైతుల భూములలో త్రిబుల్ ఆర్ రోడ్డు వేయడం మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు హైదరాబాద్ లోని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బాధిత రైతు కుటుంబాలతో హెచ్ఎండిఏ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి షాద్నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు కార్యదర్శివర్గ సభ్యులు ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న పేద రైతులకు న్యాయం చేయాలని కోరితే అక్రమ అరెస్టులు చేయించడం సిగ్గుచేటూ అని వారు అన్నారు బాధిత రైతులు ఏళ్ల తరబడి భూములను కాపాడుకుంటూ వస్తున్న తమ భూముల్లో నుండి త్రిబుల్ ఆర్ రోడ్డు వెళ్తున్న నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని కోరుతూ ఈ అక్రమ అరెస్టులు చేయడం సరికాదని మండిపడ్డారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని జిల్లా కలెక్టర్ నుండి మొదలుకొని ఎమ్మార్వో వరకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని తెలిపారు. ఇదే విషయమై ఈరోజు హెచ్ఎండిఏ కార్యాలయం ముట్టడి పిలుపునివ్వడం జరిగిందని వారు అన్నారు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా రోడ్డు పనులు చేస్తామని, ఆ సర్వే నెంబర్లను ప్రభుత్వం ఎలాంటి లావాదేవీలు చేయకుండా నిలిపివేయడం ఏమిటని ప్రశ్నించారు. పేద ప్రజలకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వమే ఇలా మొండివైఖరి అవలంబించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. పాడి పంటలే జీవనాధారంగా బ్రతుకుతున్న రైతుల నోట్లో మట్టి కొట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. లేని పక్షంలో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీకాంత్ మరియు వీరేశం భీమారం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ

**- బీఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని నగరంపల్లి గ్రామంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ప్రజలకు 22 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడ్డ బకాయిలను గుర్తు చేస్తూ, రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డు ను ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తొట్ల రాజ గొల్ల జాలికపు రవి వంగా దేవేందర్ ఖాన్ పెల్లి తిరుపతి పాల్గొన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షుడిగా మార్క మొగిలి గౌడ్**



**తొలి అక్షరం/గణపురం:**

గణపురం గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మార్క మొగిలి గౌడ్, ఉపా ధ్యక్షునిగా మార్క రవీందర్ గౌడ్, డైరెక్టర్లుగా ఆరెల్లి కుమారస్వామి గౌడ్, మండ రవి కుమార్ గౌడ్, దిండు భద్రయ్య గౌడ్, మండ అశోక్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్, బత్తిని విష్ణు గౌడ్, పోషాల రాజయ్య గౌడ్ ఎన్నికయ్యారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి శారదా మృతి చెందగా సోమవారం వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు గొట్టేముక్కుల కేశవరావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు గారు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్ తదితరులు ఉన్నారు.

## అనుమిత్ర విజయంపై భాగ్యనగర్ వాసుల ఘన సత్కారం




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 06:** షాద్‌నగర్‌కు చెందిన న్యాయవాది అంజయ్య, భాగ్యమ్మ దంపతుల కుమార్తె అనుమిత్ర గ్రూప్–1 పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మహబూబ్నగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులయ్యారు. ఆమె విజయాన్ని పురస్కరించుకొని కత్తి చంద్రశేఖర్ అప్ప మరియు నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా సత్కరించారు. చంద్రశేఖర్ అప్ప మాట్లాడుతూ ు "అనుమిత్ర కృషి, పట్టుదల యువతకు స్ఫూర్తి" అన్నారు. అనుమిత్ర మాట్లాడుతూ ు "తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకంతో ఈ విజయాన్ని సాధించాను. ప్రజల సేవకు ఈ అవకాశం వినియోగిస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి చంద్రశేఖర్ అప్ప, తంగడ పల్లి శంకర్, శ్రావణ్, బుయ్యంకార్ రాజు, పద్మ వెంకటేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ శిబిరా కార్యక్రమానికి అధికారులు



**తొలి అక్షరం:వలిగొండ అక్టోబర్, 06:** వలిగొండ మండలంలో ఎన్నికల అధికారులకు ప్రెసిడింగ్ ఆఫీసర్స్, రిటైర్నింగ్ ఆఫీసర్స్ కు రైతు వేదిక వలిగొండ లో శిక్ష ణ ఇవ్వనైనది. ఇట్టి శిక్ష ణ కార్యక్రమం లో శ్రీ జి. జలంధర్ రెడ్డి, సహాయ ఎన్నికల అధికారి , శ్రీమతి శోభారాణి, అదనపు జిల్లా ఎన్నికల అధికారి, శ్రీమతి యం. మాధవి, రిటర్నింగ్ అధికారి మరియు ట్రైనర్ ఏ. శ్రీనివాస్ గారు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## పల్లెదవాఖానను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో పల్లె దవాఖానను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.వైద్యం కోసం పల్లె దవాఖానకు వచ్చిన వృద్ధులతో మాట్లాడి వైద్యం చేసి మందులు ఇస్తున్నారా,దవాఖాన లో సిబ్బంది ఉంటున్నారా అని అడిగి తెలుసుకున్న కలెక్టర్.పల్లె దవాఖాన చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా ఉండటంతో వెంటనే చుట్టూ చెట్లను తొలగించి శుభ్రంగా చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించిన కలెక్టర్ హనుమంతరావు.

## జడ్పీటీసీ, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి ఆర్వోస్ ఎఆర్వోస్, పిఓస్‌లకు శిక్షణ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజున జడ్పీటీసీ ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు పోలింగ్ ఆఫీసర్లుకు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని రైతు వేదికలో శిక్షణా తరగతులు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి,మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్, ఎంపిడిఓ జె రాములు నాయక్, తహసీల్దార్ వి లావణ్య, ఎంఈఓ మహాదేవరెడ్డి, మండల పరిషత్ సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలి: బార్ అసోసియేషన్



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 06 :**న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని ములుగు జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన చేపట్టారు. దాడికి పాల్పడ్డ వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టం చేయాలన్నారు. వినయ్ కుమార్, వెంటేశ్వరరావు, వేణుగోపాలచారి పాల్గొన్నారు

## నెల్లికుదురులో బీఆర్ఎస్‌లో విప్లవ ధ్వని కష్టపడిన కార్యకర్తల్ని వంచిస్తే.. మేము మౌనంగా ఉండం!"

● "పార్టీని నిలబెట్టింది డబ్బున్నవారు కాదు.. ● గుండె నిండా నమ్మకం పెట్టుకున్న కార్యకర్త!" ● జడ్పీటీసీ టికెట్‌ను 'ఔట్‌సైడర్'లకు కాదు.. ● స్థానికసైనికులకే ఇవ్వాలి: నేతల సంయుక్త హెచ్చరిక ● "కార్యాలయంలో కూర్చొని కాకుండా.. ప్రజల మధ్యే అభ్యర్థి ప్రకటించాలి!"



**తొలి అక్షరం/నెల్లికుదురు అక్టోబర్ 6:** నెల్లికుదురు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల హీట్ రాజ్యాంగానికి ముందే నెల్లికుదురులో బీఆర్ఎస్‌లో అసమ్మతి జ్వాలలు దహనమవుతున్నాయి. ఇన్నాళ్లు మౌనంగా ఉన్న నాయకత్వం, ఈసారి మాత్రం తన గళాన్ని నిశ్శబ్దంగా కాదు ం గర్జనగా వినిపించింది! "పార్టీ కోసం పోరాడిన కార్యకర్తను పక్కన పెట్టి, డబ్బున్న బహిర్గత అభ్యర్థులను తీసుకొస్తే మేము మౌనంగా ఉండం" అంటూ స్పష్టం చేశారు.సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, మాజీ మండల అధ్యక్షులు ఆకుల జగ్గయ్య, ఉద్యమకారుడు వీరగాని మల్లేశం తదితరులు సంయుక్తంగా మాట్లాడుతూ ఉద్యమ సమయంలో మేమే వీధుల్లో నినదించాం.. ఇప్పుడు టికెట్ సమయం రాగానే మమ్మల్ని మరచిపోవద్దు!"నిర్ణయాలు పైస్థాయిలో తీసుకోవచ్చు... కానీ ప్రజా స్థాయిలో ఆమోదం లేకపోతే అది పార్టీకి నష్టం తప్ప లాభం కాదు!"**మా చెమటకు విలువ ఇవ్వండి... మా నమ్మకాన్ని పరీక్షించవద్దు!"** నాయకులు మరింత స్పష్టంగా మా కష్టం మీద మరొకరి కెరీర్‌లు కట్టిపెట్టే రోజులు పోయాయి. జడ్పీటీసీ టికెట్ స్థానికానికి రావాలి. ఎవరైనా పైస్థాయి నేత బలవంతంగా పంపే అభ్యర్థిని మేము అంగీకరించం."బయటివాళ్ల పేర్లు లీక్ చేస్తే.. ఈసారైనా కార్యకర్తలే నిరసనలతో బహిరంగంగా ప్రతిఘటిస్తారు" అని అల్టిమేటం జారీ చేశారు.ఈ కీలక సమావేశంలో రావిరాల గ్రామ అధ్యక్షులు అక్కెర వెంకటాచారి, బత్తిని అజయ్ గౌడ్, ఆకుల మల్లేశం, యాకయ్య, యాకేష్, శ్రీరామ్, సత్యనారాయణ, తూళ్ళ వివేక్, గొల్లపల్లి నరేష్, మండలి శ్రీకాంత్, రేఖ నరేష్, సమ్మయ్య, సంపత్ తదితరులున్నారు.

## పగుళ్లు పట్టింది.. కొత్తది త్వరగా నిర్మించండీ సారు..

● ఆర్ అండ్ బీ శాఖ మంత్రికి పత్రిక ముఖంగా వినతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:**పగుళ్ళు పట్టింది.. కొత్తది త్వరగా నిర్మించండి సారు..ఆ బ్రిడ్జిపై నుండే నిత్యం రాకపోకలు మంత్రి కోమటిరెడ్డికి విన్నపాలు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రా రెడ్డి, బిఆర్ఎస్ ఆలేరు మండల అధ్యకుడు గంగుల శ్రీనివాస్, మామిడాల ఆంజనేయులు మరియు బిఆర్ఎస్ నాయకులు.ఆ బ్రిడ్జిపై నుండి నిత్యం వేలాది మంది రాకపోకలు కొనసాగిస్తున్నారు.రెండు జిల్లాలను కలుపుతూ ఉన్న ఆ బ్రిడ్జి ప్రమాదకర స్థితిలోకి మారింది.సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి పగుళ్ళు పట్టడంతో ప్రయాణం చేసే ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.ఆలేరు మండలంలోని కొలనుపాక నుంచి బచ్చన్నపేటకు వెళ్లే బ్రిడ్జి పగుళ్ల పడడంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తమ బృందంతో పరిశీలించారు.గతంలో పార్లమెంట్ సభ్యునిగా, ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించి, బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.ప్రయాణికుల కష్టాలను తీర్చాలని కోరారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని కొండాపూర్ గ్రామంలో మామిడి పెద్ద రాజయ్య, నగరంపల్లి గ్రామంలో మేకల సలేంద్రం, ధర్మారావుపేట గ్రామంలో పూజారి మల్లయ్య మృతి చెందగ వారి కుటుంబ సభ్యులను సోమవారం బిఅర్ఎస్ మండల పార్టీ ప్రసిడెంట్ మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ సర్పంచులు రామంచ భద్రయ్య, గంధం ఉధాకర్, నాయకులు మద్దెల అశోక్, చాడకిష్ట స్వామి, గండు శ్రీధర్, ఆకుల తిరుపతి, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకుల రాజ కుమార్, పోతుల విజేందర్, తిప్పని విష్ణు, ఆకుల వీరాస్వామి, బండారి మహేందర్, మంగ రాజు, మల్లారపు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి: డీఎంహెచ్



**తొలి అక్షరం/ ములుగు అక్టోబర్ 06:**వైద్యులు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ములుగు డీఎంహెచ్ ఓ డాక్టర్ గోపాల్ రావు అన్నారు. రాయినిగూడెం పీహెచ్ సీ పరిధి మల్లంపల్లి, జాకారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గర్భిణులను గుర్తించి ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసూతి జరిగేలా చొరవ తీసుకోవాలని సూచించారు. టి.బి, నివారణకు కృషి చేయాలన్నారు.

## దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బాదం ప్రవీణ్

● అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్





**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 06 :**ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం మరియు మహిపాల్ రెడ్డి దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

## పని చేసే వారికే పట్టం - సిపిఎం అభ్యర్థులకే మద్దతు!


● జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:**స్థానిక సంస్థల ఎన్నికల పోటీలో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని,ప్రజల సేవకే అంకితమైన అభ్యర్థులకే పట్టం కట్టాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సి పి ఐ(ఎం) ఆలేరు మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శుల సంయుక్త సమావేశం సూదగాని సత్యరాజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ పేదల పక్షాన,కూలీల పక్షాన,రైతుల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ(ఎం) పార్టీ అన్నారు.ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులుగా ప్రాతినిత్యం వహించిన నాయకులు ఎలాంటి అవినీతికి తావు లేకుండా సమగ్రాభివృద్ధి ధ్యేయంగా పని చేశారని గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో ధన బల రాజకీయాలకు కాదు ప్రజల కష్టానికి తోడుగా నిలిచిన వారికి ఓటు వేయాలి అని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థాయి అభివృద్ధికి కట్టుబడి ఉన్న అభ్యర్థుల గెలుపుతోనే నిజమైన ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని మల్లేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,నల్లమాస తులసయ్య, పిక్క గణేష్,దాసి శంకర్,మండల కమిటీ సభ్యులు సంగీరాజు,మిట్ట శంకరయ్య,అందె అంజయ్య, మధ్య బోయిన ఉప్పలయ్య, తీగల వెంకటేష్,బోడ హనుమంతు,కూరాకుల మల్లి ఖార్జున్,తదితరులు పాల్గొన్నారు.

## గలగల పారేటి గంగమ్మ తల్లి..!

● బోరు నుండి పైకి ఉబికి వస్తున్న నీరు ● కేశంపేట మాజీ జెడ్పీటీసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి బోరు నుండి పారుతున్న గంగా



**తొలి అక్షరం/కేశంపేట, అక్టోబర్ 06:** కేశంపేట మండలం మాజీ జెడ్పీటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వ్యవసాయ భూమిలో వృధాగా పడి ఉన్న బోరు ఒకసారి గా నీళ్లు పైకి వచ్చి మరి ప్రవహిస్తుండడంతో గ్రామంలో చర్చనీయాంశమైంది. ప్రస్తుతం మీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుండడంతో గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ బోరుబావిని చూడడానికి వెళ్తున్నారు. ఆ నోట ఈ నోట ఈ సమాచారం బయటకు పోకడంతో మండలంలో కూడా ఈ అంశం బాగా ఆసక్తి రేపుతుంది. కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ తమ స్వగ్రామంలో 8 ఏళ్ల క్రితం వేసిన బోరు నీరు రాలేదు. అయితే ఇటీవల కురుస్తున్న వర్షాలకు భూగర్భ జలాలు ఎక్కువగా రావడంతో ఇప్పుడు ఏకంగా బోరు పైనుండి ఉబికి వస్తుండడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఇంకా ఈ విషయం యజమానులకు కూడా తెలియలేదు. ఈ విషయాన్ని వారి వద్ద ప్రస్తావిస్తే వారు కూడా ఆశ్చర్యపోయారు. తమ వ్యవసాయ భూమిలో వృధాగా ఉన్న బోరు నుండి గంగ ఉబికి వస్తుందని చెప్పగా శ్రావణ్ రెడ్డి సంభ్రమాశ్చర్యానికి గురయ్యారు.

# బోరబండ డివిజన్లో పలు అభివృద్ధి పనులకు ఒక కోటి యాబై లక్షలతో శంకుస్థాపన

**చేసిన మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి,రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్పర్సన్ బంద్రు శోభారాణి**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజవర్గంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందని తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.సోమవారం రోజు బోరబండ డివిజన్లో కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్,రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ బాబు,రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బంద్రు శోభారాణిలతో కలిసి పలు బస్తీల్లో బోరబండ నుండి అల్లాపూర్కు వెళ్లే ప్రధాన రహదారిలో(వినాయక రావు నగర్, రాజ్ నగర్,ఎస్ ఆర్ టి నగర్, బంజారా నగర్)పలు బస్తీల్లో ఒక కోటి 50 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. డివిజన్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,ఆరు గ్యారెంటీలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని బూత్ స్థాయి నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# మండల ఉత్తమ గెజిటెడ్ అవార్డు గ్రహీత డాక్టర్ కే.శ్రీనివాస్ని ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:**యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంపల్లెర్ల గ్రామంలో మండల ఉత్తమ గెజిటెడ్ హెడ్మాస్టార్ అవార్డు పొందిన పల్లెర్ల జడ్పీ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కే.శ్రీనివాస్ రావుని పల్లెర్ల తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గురువు తన శిష్యులకు విద్య బుద్దులు నేర్పి వాళ్ళను ఉన్నత శిఖరాలకు తీర్చి దిద్దండమే గురువు లక్షణం అలాంటి సేవలు అందించినందుకె ఉత్తమ అవార్డులు లాభిస్తాయని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జి.వెంకన్న,పల్లె శంకర్,నాగమల్లు, నరసయ్య,జెట్ట రవీందర్, విజయ,తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**
- **సిపిఎం నాయకులు రైతుల అరెస్టు నిరసిస్తూ నిరసన కార్యక్రమం**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 6:**రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కునే పద్ధతి సరైంది కాదని భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకులను రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. త్రిబుల్ ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు సిపిఎం ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా రాత్రికి రాత్రి సిపిఎం నాయకులను రైతులను అరెస్టు నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్లో కార్యకర్తలతో తో సిపిఎం కార్యకర్తలు నిరసన తెలపడం జరిగింది. పెంటయ్య మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ రోడ్డులో గతంలో చేసిన అలైన్మెంట్ కు విరుద్ధంగా నూతనంగా చేయడం అనేకమంది పేద రైతుల భూములు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దివిస్ లాంటి కార్పొరేటు బడా పెట్టుబడిదారులకు తలొగ్గి అమాయక రైతుల భూములు బలి చేయవద్దని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, మేడి గణేష, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండాల నరేష్, మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, కునూరు మల్లేష్, గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యం,గుణగంటి మల్లేశం, నాగటి లక్ష్మణ్, తాడూరి కృష్ణ, గుండాల బిక్షం, గుండాల నరేష్, కొమ్ము నాగరాజు, కొమ్ము నరేష్ పాల్గొన్నారు.


# ప్రజల కోసం పోరాడే సిపిఐ పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించండి



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 6:** రామన్నపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తులు అవగాహన ప్రకారం ఉంటాయని సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక త్యాగాలు చేసిందని, పదవులు కూడా త్యాగం చేసిందని కావున ప్రజలందరూ గమనించి సిపిఐ పార్టీ అభ్యర్థులను ఎంపీటీసీలుగా, సర్పంచ్,,వార్డ్ నెంబరులు గా గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు కోరారు. సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి. నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సహాయ కార్యదర్శి కళ్ళెం రామచంద్రం,సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, వీరమల్ల ముత్తయ్య, భగవంత గంగాపురం వెంకటయ్య ,గాలయ్య, ఊట్కూరి కృష్ణ , కళ్ళెం జగన్నాథం, శివరాత్రి సమ్మయ్య ,పెండం రవీందర్ తదితరులు పాల్గొన్నారు..

# పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**
- **అదనపు కలెక్టర్తో కలిసి జిల్లా స్థాయి వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న అధికారులు**








**తొలి అక్షరం/రంగారెడ్డి,అక్టోబర్ 06:** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలను నోడల్ అధికారులు, పోలింగ్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పోలీస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎన్నికల నోడల్ అధికారులు, అడిషనల్ కలెక్టర్లతో కలిసి జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు సూచించారు. మండల స్థాయి ఎన్నికల అధికారులు ఒక టీంగా ఏర్పడి సమన్వయంగా పనిచేయాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సభలు, ర్యాలీలు సమావేశాల కొరకు అనుమతి పొందాల్సి ఉంటుందని సంబంధిత సమాచారాన్ని ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించనట్లైతే నిబంధనలకు లోబడి ఖర్చుల పరిశీలన చేస్తారని అన్నారు. సరైన అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించకూడదని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ సర్వేలెన్స్ టీం, స్టాటిస్టిక్ సర్వేలెన్స్ టీంలు, ఆయా టీంలలో పోలీసు శాఖ సిబ్బంది తప్పని సరిగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు ప్రొసైడింగ్, సహాయ ప్రొసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్ ఇతర ఎన్నికల సంబంధిత ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నిక ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు.పోలీసు శాఖ అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేస్తూ ఎన్నికలను సమర్దవంతంగా నిర్వహించడం జరుగుతుందని డిసిపి సునీతారెడ్డి తెలిపారు. అడిషనల్ డిసిపిలు సమస్యాత్మక గ్రామాలను త్వరలో గుర్తించి తగిన విధంగా బందోబస్తు ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ శాఖ అడిషనల్ డీసీపీలు, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, అబ్కారి శాఖ సుపరిడెంట్లు కృష్ణప్రియ, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, రెవెన్యూ డివిజినల్ అదికారులు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మునిపంపులలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆద్వర్యంలో ఘనంగా దసరా వేడుకలు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 6:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలోని శివాజీ శాఖలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విజయదశమి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్య వక్తగా నల్గొండ విభాగ్ గోసేవా ప్రముఖ్ కటకం నాందేవ్ జీ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవా ప్రముఖ్ శిల పాండ ముఖ్య అతిధి గంజి భూమన్నాథం, స్వయంసేవకులు, వివిధ క్షేత్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సిజేపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద బహుజనులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.


# లోడి లక్ష్మమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** యాదాద్రి భువనగిరి బ్యూరో,ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లోడి రాజేందర్ గౌడ్ మాతృమూర్తి లక్ష్మమ్మ మృతి చెందరు. వారికీ ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు బీసు చందర్ గౌడ్. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, పల్లెర్ల మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,కూరెళ్ల మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య,గానగాని మల్లేశం, ఆత్మకూర్ గౌడ సంఘం అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, పంజల వెంకటేష్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,జమ్ముల కృష్ణారెడ్డి, సోలిపురం దయాకర్ రెడ్డి, లోడి ఆంజనేయులు,లోడి నరేష్,లోడి రాజు,నోముల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర నాటికి మల్లంపల్లి బ్రిడ్జి సిద్ధమయ్యేనా..!?





**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 06 :** ధ్వంసమైన కటాక్షపూర్ మత్తడి, మల్లంపల్లి వంతెన రూపంలో 163 జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య అధికమైంది. ఇటీవల కూలిపోయిన మల్లంపల్లి వంతెనకు మరమ్మతులు చేసి రాకపోకలను పునరుద్ధరణ చేశారు. కానీ, జనవరిలో జరిగే మేడారం మహా జాతరకు రెండు నెలల ముందు నుంచే భక్తులతో వేలాదిగా వచ్చే వాహనాలకు ఇప్పుడున్న రహదారి పరిస్థితి ఏమాత్రం సహేతుకం కాదు. బ్రిడ్జి పనులు పురోగతిలో ఉండగా జాతర నాటికి పూర్తవుతాయా..? అనే సందేహం నెలకొంది

# ఎన్నికలు ఒక అవకాశం... జీవితం కాదు!”

**నాయకులు ముందుకు రావాలి కానీ అప్పుల బారిన పడొద్దు**

**భావోద్వేగ ప్రసంగంతో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్**



**తొలి అక్షరం/మరిపెడ అక్టోబర్ 6:** మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ రాజకీయాల్లో ఉన్న యువతకు ఒక బలమైన సందేశం ఇచ్చారు. “ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీలో దిగడం గొప్ప విషయం. నాయకత్వం చూపించాలనే తపన అభినందనీయం. కానీ ఆ ఉత్సాహంలో అప్పులు చేసి భవిష్యత్తు తాకట్టు పెట్టకండి,” అని స్పష్టంగా హెచ్చరించారూ గెలిచినా గెలవకపోయినా ప్రజలు రెండు రోజులు మాత్రమే పొగడ్తలు మాట్లాడతారు. కానీ ఓడిపోతే మన ఇంటి గుమ్మం కూడా అందరికీ కనిపించదు. అప్పుల భారాన్ని మోసేది మనమే. కన్నీళ్లు తుడిచేది మన కుటుంబమే. వారి ఆనందం కోసం రాజకీయాల్లోకి రావాలి గాని వారి కన్నీళ్లకు కారకులు అవ్వకండి,” అంటూ ఆయన హృదయాన్ని తాకేలా మాట్లాడారు.సేవాభావం ఉంటే ప్రజలే మిమ్మల్ని గెలిపిస్తారు%ొ%యువతకు సందేశాన్ని ఇచ్చారు అలాగే గ్రామ పంచాయతీని ఏకగ్రీవం చేస్తే 5 లక్షల రూపాయలు ప్రభుత్వం తరపున ఇస్తాం అన్నారు ఈసారి కష్టపడ్డ కార్యకర్తలకే టికెట్లు ఇస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్**

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఉత్సాహం తెప్పించింది.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి పూర్వ వైభవం తేవడమే తమ లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు.మండల కేంద్రంలోని సోమవారం పిఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు ఉత్సాహాన్నిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ బీఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధి,రైతు సంక్షేమం,పేదల జీవన ప్రమాణాల పెంపు ఈ పార్టీ పాలనలోనే సాధ్యమైంది కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధించడానికి ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేర్చాలని సూచించారు. మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఏకతాటిపై నిలబడి ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో బలమైన నెట్‌వర్క్ కలిగిన బీఆర్ఎస్ పార్టీ తిరిగి ప్రజాభిమానాన్ని సంపాదిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.సభలో కార్యకర్తలు పార్టీ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పునరాగమనం కోసం పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్న దృశ్యాలు ఆత్మకూరు ఎం మండలంలో కనిపిస్తున్నాయని నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి మాజీ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య మాజీ జెడ్పిటిసి పూర్ణచందర్ రాజు మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు కాలే మల్లేష్ మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు మండల పార్టీ జనరల్ సెక్రెటరీ పంజాల వెంకటేష్ రంగారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్లు నాయిని నరసింహారెడ్డి కోల సత్తయ్య ఘనగాని మాధవి జిల్లా రైతుబంధు డైరెక్టర్ బీసు ధనలక్ష్మి మల్లేశం మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అజీముద్దీన్ జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు శంతన్ రాజు టిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు గజ్జెల్లి మహేష్ కిషన్ రెడ్డి వంశీ మణికుమార్ సురేందర్ రెడ్డి సురేష్ చారి యాస మహేందర్ రెడ్డి హైమద్ పంజాల రాజు గడ్డం సతీష్ మద నరేష్ నాగరాజు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితుడికి అందజేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్



**తొలి అక్షరం/చిట్యాల అక్టోబర్ 6:** చిట్యాల మండల కేంద్రం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చిలుక రాకేష్ తన 6 నెలల క్రితం చిట్యాల కి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో పోగొట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల ఎస్ఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ అట్టి మొబైల్ని సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో పొందుపరిచి వరంగల్ లో గుర్తించగా చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ వరంగల్ నుంచి మొబైల్ ని తెప్పించి చిలుక రాకేష్ కి అందించడం జరిగింది, తను పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని తిరిగి ఇప్పిచ్చినందుకు చిట్యాల ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు.

## డీపీఆర్వోను కలిసిన జిల్లా తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ జర్నలిస్టు



**తొలి అక్షరం/వరంగల్ జిల్లా అక్టోబర్ 06:** వరంగల్ జిల్లా డిపి ఆర్ ఓ మహమ్మద్ ఆయుబ్ ను ఇటీవల నూతనంగా ఎన్నుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున డి పి ఆర్ ఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు పోడేటి అశోక్ మాట్లాడుతూ... జర్నలిస్టులు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. అగ్రిడిటేషన్ కార్డుల గడువును మరోసారి పొడిగించకుండా కొత్త కార్డులను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్,మచ్చిక వెంకటేశ్వర్లు, జోగుల కుమారస్వామి,జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కుంటమల్ల అరవింద్, దోనాల రమేష్,తోకల శ్రీనివాస్ రెడ్డి,రౌతు హరికృష్ణలు పాల్గొన్నారు.


## సుప్రీంకోర్టు జడ్జిపై దాడి... రాజ్యాంగంపై దాడే.



**తొలి అక్షరం/బెల్లంపల్లి, అక్టోబర్ 06 :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగంపై చేసినట్లేనని పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గోడిసెల శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ మండిపడ్డారు. సోమవారం బెల్లంపల్లిలో న్యాయమూర్తి దాడిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్దిస్ట్ దళిత కమ్యూనిటీ నుంచి వచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై లాయర్ రాకేష్ కిషోర్ దాడిని రాజ్యాంగంపై మనువాద దాడిగా అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధకంగా మాట్లాడటం, తీర్పులు ఇవ్వడాన్ని సహించలేక సహనం కోల్పోయినా మనువాది లాయర్ దాడికి దిగారన్నారు. అంతేకాకుండా సనాతన ధర్మాన్ని కించపరుస్తే ఊరుకునేది లేదని న్యాయమూర్తినే హెచ్చరించడం, క్షమించరాని నేరమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి కఠి%శీ%గా శిక్షంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అక్కు ఉమ, ప్రచార కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, అక్కు కృష్ణ, కార్యదర్శి అక్కుకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గొడిసెల స్వామి, దూబాసి రవి, సంయుక్త కార్యదర్శి ఉంద్రాల రవి, ముఖ్య సలహాదారులు వేల్పుల కనకయ్య, జెంజర్ల రవిరాజ్, ఎంజల కుమార్, జంగం డాక్టర్ పాల్గొన్నారు.

# బీసీల 42% రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సబ్బండ బిసి కుల సంఘాల సమావేశం

- **పాల్గొన్న మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్లో సబ్బండ బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇతన ఇస్నా ఉత్నా బాగా దారి ఇతిన ఈస ఉతన బాగా దారి ఎంత జనాభా ఉందో అంత రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్ గాంధీ ఆదేశం మేరకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరిల నేతృత్వంలో రాష్ట్రంలో నిర్వహించిన చట్టబద్ధతగా కుల గణన చేసి కుల గణాన ప్రకారం 56% ఉన్న బీసీలకు 42% రాజ్యాంగపరంగా విద్యా ఉద్యోగ రాజకీయలలో రిజర్వేషన్లను కల్పించాలని చిత్తశుద్ధితో చేస్తున్న కృషిని యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ కుల సంఘాల మందరం అభినందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ 42 శాతం రిజర్వేషన్లను ఈనెల 8వ తేదీన జరిగే హైకోర్టులో తుది తీర్పులో కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఫలితం దక్కాలని ఆకాంక్షిస్తూ బీసీల నోటి బుక్కను అడ్డుకోవద్దని అందరూ సహకరించాలని బిఆర్ఎస్ బిజెపి పార్టీలను వివిధ ఉన్నత వర్గాల ప్రజలను కోరుకుంటూ 42 శాతం రిజర్వేషన్లు జరిగే విధంగా అమలు అయ్యే విధంగా స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగే విధంగా సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మాటూరి బాలేశ్వర్ దాసరపు నరసింహ శాలివాహన సంఘం కోడిమాముల కృష్ణ చిన్నగారి బలరాం విశ్వబ్రాహ్మణ నాయకులు దేవరకొండ నరసింహ చారి పద్మశాలి సంఘం శ్యామల రవీందర్ నరేష్ వడిచర్ల కృష్ణ యాదవ్ యాదగిరి యాదవ్ ఒగ్గె నరసింహ యాదవ్ రజక సంఘం నాయకులు సిరికొండ శివకుమార్ ముదికొండ వెంకటేష్ గౌడ సంఘం నుండి ఆర్జీపురం ఆంజనేయులు గౌడ్ నరేష్ గౌడ్ వడ్డెర సంఘం నుండి దేవరంగుల కవిత వడ్డరి యాదగిరి వంజరి కుల సంఘం నుండి సాల్వేరు ఉపేందర్ కాలియా నాగరాజ్ మరియు హౌసింగ్ బోర్డ్ సీనియర్ సిటిజన్ నాయకులు పాలడుగు శేఖర్ మెత్తింటి భాస్కర్ జిట్ట యాదిరెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆత్మకూరు(ఎం)గడ్డపై గులాబి జెండా ఎగరాలి

- **స్థానిక సంస్థల సన్నాహక సమావేశంలో పాల్గొని ప్రసంగించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 06:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని స్థానిక పీఎస్ గార్డెన్లో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల సమావేశంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కొప్పుల హరిదీప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఎంపీటీసీలు, సర్పంచులు,వార్డు మెంబర్లు అన్ని బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.అదేవిధంగా ఏ గ్రామ పంచాయతీకి ఆ గ్రామ పంచాయతీ గ్రామ శాఖ మరియు కార్యకర్తలు అందరూ ఒక్కతాటిపై కూర్చొని గెలిచే అభ్యర్థులను నిర్ణయించాలన్నారు.మండల కేంద్రంలోని అన్ని గ్రామలకు తాను ప్రచారానికి వస్తానని దగ్గరుండి అందర్నీ గెలిపించుకునే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలు మరియు లబ్ధి పొందినటువంటి వారందరినీ కలిసి ఓటు అడగాలని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చి మరిచినటువంటి హామీలను చూపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అన్యాయాలను ప్రజలందరికీ వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కురెళ్ళ తాజామాజీ సర్పంచ్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య యాదవ్ , రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు యాస ఇంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు,మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు,ఆత్మకూరు ఎం తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత, సింగారం తాజామాజీ ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపిపి కాలే మల్లేష్,మాజీ ఎంపీపీ ప్రతికంఠం హేమలత రాజు,టిఆర్ఎస్ జిల్లా నాయకులు కాంబోజు భానుప్రకాష్,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ పంజాల వెంకటేష్,యాస రంగారెడ్డి, మామిడి శ్రీనివాస్ రెడ్డి,తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పారుపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్లు నాయి నరసింహారెడ్డి,కోల సత్తయ్య,గనగాని మాధవి మల్లేశం,కొరటికల్ మాజీ సర్పంచ్లు కోడిమాల యాదగిరి గౌడ్,పెండం పురుషోత్తం,మాజీ జిల్లా రైతు బంధు డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజీముద్దీన్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు,బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, గజ్జెల్లి మహేష్,గడ్డం సతీష్ గౌడ్, నాతి మల్లికార్జున్,పంజాల రాజు, మహమ్మద్ అహ్మద్,యాస మహేందర్ రెడ్డి,గట్టు విశాల్,కిషన్ రెడ్డి,ఏనూతల వంశీ కృష్ణ,కూరెళ్ళ మణికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ కార్యాలయానికి తరలిన భూ నిర్వాసితులు

**ట్రిపుల్ ఆర్ఆర్ఆర్ అలాన్మెంట్ మార్చే వరకు పోరాడుతాం**

**సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 06:** ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ హెచ్ఎండిఏ కార్యాలయా ముట్టడికి షాద్నగర్ నుంచి భూ నిర్వాసితులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ..... ట్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ షాద్నగర్ నియోజకవర్గం కేంద్రం నుంచి కేశంపేట్ మండలం గ్రామస్తులు 9 రేకుల నిడద వెళ్లి ఫరూక్నగర్ మండలంలోని భీమారం అయ్యవారిపల్లి ఉప్పరిగడ్డ తండా కొందుర్గు మండలంలోని తంగేళ్లపల్లి చెరుకుపల్లి తుమ్మలపల్లి ట్రిబుల్ ఆర్ బాధిత రైతు కుటుంబాలు ధర్నాకు తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో నిరసన వ్యక్తం చేయాలని ముఖ్యంగా ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు ఇట్టి పేద రైతులు అట్టి భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇట్టే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా ఇంకోచోట ఇంకోరకంగా ప్రకటిస్తూ ఇది కేవలం ఎక్కడ ప్రకటించిన అట్టి భూముల రైతులు పేద రైతులు ఉన్నారు ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన గురవుతున్నారు. దీని వలన పేద రైతులు మా భూములు పోవడం వల్ల మేము జీవించేది ఎట్లా బ్రతికేది ఎట్లా అని మనం ఏదైనా గురవి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూములు జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా 90% రైతులకు చిన్న సన్నకారు రైతులు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో తమ భూములను కోల్పోతున్నారన్నారు కాబట్టి పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో రైతులను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని రైతుల పక్షాన పోరాడి సాధించేవరకు ఈ పోరాటాన్ని వదిలే ప్రసక్తి లేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు చంద్రకాంత్ రమేష్ బోజియా హరీష్ నరేష్ సుదర్శన్ రెడ్డి యాదయ్య భీమయ్య మల్లయ్య సత్తయ్య యాదమ్మ. విజయ అనంతమ్మ మణెమ్మ లక్ష్మమ్మ కుమార్ శోభ మంజుల శివరాములు తదితరులు పాల్గొన్నారు.

# సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను

- టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!
- బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!





వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు.మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా):యశస్వి జైస్వల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

**వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!**

భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు.విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత



కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది.కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది.మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ %జం% ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా %జం% ఆస్ట్రేలియా %20×% టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

# భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో వింతైన సంఘటనలు

2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. సాధారణంగా ఇండో- పాక్ మ్యాచ్ అంటేనే కాంట్రవర్సీలు ఉంటాయి. తాజాగా మహిళల మ్యాచ్‌లోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈసారి భారత్- పాక్ మ్యాచ్‌లో ఒకటి,రెండు కాదు నాలుగు వింత సంఘటనలు జరిగాయి.2025 ఆసియా కప్‌లో పాక్ ఆటగాళ్లతో భారత పురుషుల జట్టు కరచాలనం చేయలేదు. అదే విధానాన్ని భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఫాలో అయ్యింది. టాస్ సమయంలో పాక్ కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయలేదు. కనీసం ఒకరినొకరు చూసుకోలేదు.టాస్ సమయంలో ఇంకో అనూహ్యమైన సంఘటన జరిగింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కాయిన్‌ను గాల్లోకి విసిరినప్పుడు, పాక్ కెప్టెన్ ఫాతిమా టెయిల్స్ అని కాల్ ఇచ్చింది. అయితే, మ్యాచ్ రిఫరీ షాంద్రే ఫ్రిట్జ్ మాత్రం ఆమె హెడ్స్ అన్నట్లుగా చెప్పింది. టాస్ కూడా అనుకూలంగా రావడంతో ఫాతిమా అక్కడ జరిగిన పొరపాటును చెప్పే ప్రయత్నం చేయలేదు.ఈ మ్యాచ్‌లో మైదానం పురుగులతో నిండిపోయింది. దీని



వల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది. దాదాపు పావుగంట మ్యాచ్ ఆగిపోయింది. సిబ్బంది వచ్చి పిచికారి కొట్టి పురుగులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభం అయ్యింది.మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ మునిబా అలీ రనౌట్ వివాదాస్పదం అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి మునీబ్ అలీని థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. నిజానికి, క్రాంతి గౌర్ వేసిన బంతి మునీబా ప్యాడ్‌ను తాకి గల్లీలోకి ఎగిరింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న దీప్తి శర్మ బంతిని తీసుకొని స్టంప్స్‌పైకి విసిరింది. మునీబా క్రీజు లోపల తన బ్యాట్‌ను పైకెత్తి చూస్తుండగా అది ఆమెకు తగిలింది. ఆ తర్వాత థర్డ్ అంపైర్ ఆమెను ఔట్‌గా ప్రకటించాడు. ఇది కాస్త కాంట్రవర్సీ అయ్యింది.పాక్‌పై టీమ్‌ఇండియా 88 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. 248 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్ 43 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయ్యింది. పాక్ బ్యాటర్లలో సిద్రా అమిన్ (81 పరుగులు) రాణించింది. ఆమెనే పాక్‌లో టాప్ స్కోరర్. సిద్రా పోరాటంతో పాక్ గేమ్‌లోకి వచ్చినట్లు కనిపించింది. కానీ ఆమెను స్నేహ్ రానా అద్భుత బంతిలో బోల్తా కొట్టించింది. భారత్ బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 3, స్నేహ్ రానా 2 వికెట్లు దక్కించుకున్నారు.ఈ విజయంతో భారత్ పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లోకి దూసుకెళ్లింది. ఇప్పటికి రెండు మ్యాచ్‌లు ఆడిన టీమ్‌ఇండియా రెండింట్లోనూ నెగ్గింది. దీంతో ప్రస్తుతం 4 పాయింట్లు (ం1.515 రన్‌రేట్)తో టాప్‌లో ఉంది. ఇక భారత్ తమ తదుపరి మ్యాచ్ అక్టోబర్ 09న సౌతాఫ్రికాతో ఆడాల్సి ఉంది.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్



కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%ూహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గనమార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి.ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు.

# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం



వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది.వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు.వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది.వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు.

# భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు

**ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్ట్‌లు, టీ20లు ఎక్కువ**

**వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు**

**అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు**

**దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు**

వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడంతోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు.తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్ట్‌లు, టీ20లు ఉన్నాయి.ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్ధం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం.

## 'మాస్ జాతర' నుంచి రొమాంటిక్ ట్రీట్..

# కొత్త పాట ప్రోమో విడుదల



మాస్ మహారాజా రవితేజ, యంగ్ సెన్సేషన్ శ్రీలీల జంటగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా నుంచి మరో అప్‌డేట్ వచ్చింది. సినిమా ప్రమోషన్లలో భాగంగా, చిత్ర యూనిట్ 'హుడియో.. హుడియో' అనే రొమాంటిక్ పాట ప్రోమోను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ ప్రోమో సోషల్ మీడియాలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఈ పాట ప్రోమోలోని రొమాంటిక్ బీట్స్, విజువల్స్ యూత్‌ను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా, ఇందులో శ్రీలీల లంగావోణీలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచి, హేషమ్ అబ్దుల్ వహాబ్‌తో కలిసి ఆలపించిన ఈ పాటకు దేవ్ సాహిత్యం అందించారు. పూర్తి పాటను అక్టోబర్ 8న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో అభిమానులు పూర్తి పాట కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో, ప్రమోషన్ల వేగాన్ని పెంచిన చిత్ర బృందం వరుస అప్‌డేట్లతో సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# నాగశౌర్య కొత్త సినిమా

# బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భారీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా విధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.





# మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు సమంత

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.




# ఓటీటీ తెరపైకి కిష్కింధపురి



ఈ మధ్య కాలంలో థియేటర్ల దగ్గర సందడి వాతావరణం ఎక్కువగా కనిపించలేదు. చాలా తక్కువ సినిమాలు మాత్రమే 3 రోజుల తరువాత కూడా నిలబడ్డాయి. అలాంటి పరిస్థితుల్లో క్రితం నెలలో ఒకేరోజు విడుదలైన రెండు సినిమాలు, థియేటర్ల దగ్గర తమ జోరు చూపించాయి. అవి ఒకటి 'మిరాయ్' అయితే, మరొకటి 'కిష్కింధకాండ'. ఈ రెండు సినిమాలు కూడా డిఫరెంట్ జోనర్స్ నుంచి వచ్చినవే.సోషియో ఫాంటసీ నేపథ్యంలో వచ్చిన 'మిరాయ్' .. హారర్ టచ్ తో సాగే 'కిష్కింధకాండ' ఈ రెండూ కూడా ఒకే రోజున ఓటీటీ ప్రేక్షకులను పలకరించనున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి జియో హాట్ స్టార్ లో 'మిరాయ్' స్ట్రీమింగ్ కానుండగా, అదే రోజున 'జీ 5'లో 'కిష్కింధపురి' అందుబాటులోకి రానుంది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'కిష్కింధపురి'లో, అనుపమా పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. నిజానికి పోస్టర్స్ దగ్గర నుంచే ఈ సినిమా చాలామందిలో ఆసక్తిని పెంచింది. సినిమాకి వెళ్లొచ్చిన వారు కూడా కంటెంట్ ఇంట్రెస్టింగ్ గా ఉందని చెప్పుకున్నారు. 10 రోజులలో ఈ సినిమా 30 కోట్లకి పైగా రాబట్టింది.

అయితే ఈ సినిమా సోలో రిలీజ్ ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేదనే టాక్ వినిపించింది. అలాంటి ఈ సినిమాకి ఓటీటీ వైపు నుంచి మంచి రెస్పాన్స్ రావడం ఖాయమనే అభిప్రాయాలూ వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఈ సినిమా ఓటీటీ వైపు నుంచి ఏ రేంజ్ లో దూసుకుపోతుందో.

# నాగార్జున 100వ సినిమా 'లాటరీ కింగ్' ?



సీనియర్ హీరో అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే 100వ సినిమాను ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో 'కుబేర', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో మంచి ఊపు మీదున్న ఆయన, తన వందో ప్రాజెక్టును కూడా సెట్స్‌పైకి తీసుకెళ్లారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి 'లాటరీ కింగ్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను దాదాపు ఖరారు చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, తమిళ దర్శకుడు కార్తీక్ దర్శకత్వంలో నాగార్జున 100వ చిత్రం తెరకెక్కుతోంది. ఇది పూర్తిస్థాయి యాక్షన్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకోనుంది. నాగార్జున సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది.

ఇప్పటివరకు 'కింగ్-100' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా ప్రచారంలో ఉంది. అయితే, తాజాగా మేకర్స్ 'లాటరీ కింగ్' అనే పేరును ఖరారు చేశారని విశ్వసనీయ సమాచారం. దీనిపై అతి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అక్కినేని అభిమానులు పండగ చేసుకుంటున్నారు.